# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

సోమవారం 23 అక్టోబర్ 2023 పేజీలు : 6






## జగనాసుర దహనం చేద్దాం!

▸▸ విజయదశమికి వినూత్న నిరసనకు లోకేశ్ పిలుపు ▸▸ నెల్లూరు, తిరుపతి జిల్లాల వ్యాప్తంగా నేడు టిడిపి వినూత్న నిరసన




దసరా వేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జగ న్మాత కనకదుర్గమ్మ రోజుకోక అవతారంలో తొమ్మిది రోజులపాటు భక్తులకు దర్శనం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇకపోతే విజయదశమి రోజున చెడుకు చిహ్నంగా రావణుడి దిష్టిబొమ్మను దహనం చేస్తారు. చెడుపై మంచి విజయం సాధించినందుకు విజయదశమి పండుగ రోజున రావణాసురుడి దిష్టబొమ్మను దహనం చేస్తారన్న విషయం తెలిసిందే.

6

## రోగులకు పుట్టినిల్లు వాటర్.. ప్లాంట్లు!

పీల్చే గాలి తర్వాత మనిషికి అత్యంత ముఖ్యమైనది తాగునీరు. ఒకప్పుడంటే కొళాయి నీరో, తాగునీటి బావి నీరో తాగేవారు. కాలానుగుణంగా ప్రజల జీవన విధానంలో మార్పు వచ్చింది. ఫలితంగా ఇప్పుడు నగరం నుంచి మొదలు మారమూల గ్రామం వరకు అందరూ మినరల్ వాటరే తాగుతున్నారు. డిమాండ్ నానాటికీ పెరుగుతుండటంతో తాగునీటి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. పెట్టుబడి తక్కువ, రాబడి ఎక్కువ ఉండటంతో వ్యాపారులు జనరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్‌నే మినరల్ వాటర్‌గా పేర్లు మార్చి వాటర్ క్యాన్ రూ.20పై ధరకు విక్రయిస్తున్నారు. సాధారణ నీళ్లల్లో రసాయనాలు కలిపి మినరల్‌వాటర్‌గా అమ్ముతున్నట్టు ఆరోపణలున్నాయి. ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్‌లు లేకుండానే ప్యూరిఫైడ్ పేరుతో అమ్మకాలు జరుపుతుండటం విస్మయం కలిగిస్తోంది.

గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

### వానాకాలంలో డయేరియా, విష జ్వరాలు విజృంభించే ప్రమాదం

- గూడూరులో వందలకుపైనే వాటర్ ప్లాంట్లు
- ఫిల్టర్ వాటర్ పేరిట విచ్చలవిడిగా వాటర్ దందా
- బీఐఎస్ ప్రమాణాలు ఉన్నవి కొన్ని మాత్రమే..
- అపరిశుభ్ర వాతావరణంలో కొనసాగుతున్న ప్లాంట్లు
- ప్రమాదకర బ్యాక్టీరియా, ఫంగస్ వైరస్‌కు నిలయాలు
- గల్లీకో వాటర్ ప్లాంట్ వెలుస్తున్న వైనం
- బాగా సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- రూల్స్ విరుద్ధంగా వాటర్‌లో ఎక్కువ మోతాదులో రసాయనాలు మిక్సింగ్ చేస్తున్న వైనం

2








అందరికీ ఈ విజయదశమి నుండి అన్ని రంగాల్లో విజయమే దక్కాలని కోరుకుంటూ పాఠకులకు, ప్రకటనకర్తలకు, జర్నలిస్టులకు, మిత్రులకు కుటుంబసభ్యులకు




ప్రజాప్రశ్న


4

## కన్నుల పండువగా.. నవరాత్రి బ్రహ్మోత్సవాలు

- స్వర్ణరథంపై దేవదేవుడు శ్రీ వేంకటాద్రీశుడి విహారం
- తిరుమాడ వీధులలో కడు రమణీయంగా స్వర్ణ రథోత్సవం
- బంగారు తేరులో శ్రీవారు పయానిస్తూ భక్తులకు కృపా కటాక్షాలు
- రాత్రి అశ్వ వాహనంపై మలయప్ప స్వామి దర్శనం
- చివరి దశకు చేరుకున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- శ్రీవారి చక్ర స్నానానికి సర్వం సిద్ధం







ప్రజాప్రశ్న సోమవారం 23 అక్టోబర్ 2023



మినరల్ వాటర్కు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో గల్లీకి ఒక ప్లాంట్ ఏర్పాటు చేసి పోటాపోటీగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక నీటి సరఫరాలోనూ దోపిడీ కనిపిస్తోందిప్రజల తాగునీటి అవసరాలు ఆసరా చేసుకున్నారు. ఆ వ్యాపారులు. నీరున్న ప్రాంతం.. రవాణాకు అనువుగా ఉండే ప్రదేశంలో గది అద్దెకు తీసుకుని బోరేసుకుంటారు. మూడు ఆటోలు, వంద క్యాన్లు కొనుగోలు చేసి.. నలుగురు మనుషులను వర్కర్లుగా పెట్టుకుంటారు. ఉదయం లేచింది మొదలు పొద్దుపోయే వరకు మోటారుతో క్యాన్లలో నీటిని నింపుతూ.. ఇంటింటికి తిరుగుతూ అమ్ముతుంటారు. డబ్బులు పెట్టి కొంటున్నాం కదా.. మినరల్ వాటరే తాగుతున్నాం అనుకుంటారు. కానీ.. అవన్నీ జనరల్ వాటర్ అనే విషయం సామాన్య ప్రజలకు తెలియదు.

## రోగాలకు పుట్టినిల్లు... వాటర్ ప్లాంట్లు!

### అపరిశుభ్రంగా కొన్న వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్న వ్యాపారులు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఫిల్టర్ వాటర్ ప్లాంట్. గూడూరు నియోజకవర్గం లో ఉన్న ప్లాంట్ లో చుట్టూ చెత్తాచెదారం, దుమ్ము ధూళి.నీటి ట్యాంకుల పక్కనే పారుతున్న మురుగునీరు.. కనీస పరిశుభ్రత కూడా లేని ఇక్కడి నీళ్లు తాగితే. ఏ రోగాలు వస్తాయో తెలియని దుస్థితి. నిజానికి మనం కలుషితాలు ఉండవని, ఆరోగ్యం కోసమని వాటర్ ప్లాంట్లలో నీళ్లను కొనుక్కుని మరీ తాగుతున్నాం. కానీ ఇలాంటి చోట్ల నుంచి డబ్బులు ఇచ్చి మరీ అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం.

మంచి నీళ్లంటే..?మనం తాగడానికి పనికొచ్చే నీళ్లు.. మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే నీళ్లు.అందులోనూ శుద్ధి చేసిన నీళ్లంటే..?మనకు మరింతగా 'మంచి' చేయాల్సిన నీళ్లు.. అనారోగ్యానికి దూరంగా ఉంచాల్సిన నీళ్లు.. మరి గూడూరు నియోజకవర్గం లోని వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేసిన మంచి నీళ్లు అయితే.. ఉన్న ఆరోగ్యాన్ని చెడగొట్టే నీళ్లు..! కొత్త కొత్త రోగాలను తెచ్చిపెట్టే నీళ్లు!?మరీ కఠినంగా ఉన్నా చాలా వరకు ఇదే నిజం. ప్లాంట్లలో, చుట్టూ అపరిశుభ్ర పరిస్థితులు.సరిగా శుభ్రం చేయని ట్యాంకులు, పైపులు..నామ్‌కేవాస్తేగా పైపైన కడిగి నీళ్లు నింపే బబుల్స్.. కొన్నిచోట్ల మరీ మురుగునీరు పారుతున్నా ఆ పక్కనే కొనసాగుతున్న వాటర్ ప్లాంట్లు.. ప్రమాదకర బ్యాక్టీరియా, ఫంగస్‌లకు నిలయాలు. అన్నీ కాకున్నా చాలా వాటర్ ప్లాంట్లతో పరిస్థితి ఇదే. నిర్వాహకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టించుకోనితనం కలిసి జనం ఆరోగ్యానికి ముప్పు తెచ్చిపెడుతున్న దుస్థితీ ఇదే. అసలే వానాకాలం మొదలు కాబోతుంది విషజ్వరాలు, డయేరియా వంటివి విజృంభించే ఇలాంటి సమయంలో.

- వాటర్ ప్లాంట్ల అపరిశుభ్రతపై " ప్రజా ప్రశ్న" క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించింది.
- ఇందులో వెల్లడైన అంశాలతో ప్రత్యేక కథనం..

గూడూరు నియోజకవర్గం లో గల్లీకొకటిగా పుట్టగొడుగుల్లా గూడూరు నియోజకవర్గం లో అనుమతి లేని వందలాది వాటర్‌ఫిల్టర్ ప్లాంట్లుజనం ఆరోగ్యంతోచెలగాటమాడుతున్నాయి. అపరిశుభ్ర పరిసరా లు.. ప్రమా ణాల ప్రకారం శుద్ధి చేయని నీళ్లతో జనం రోగాల పాలవుతు న్న పరిస్థితి నెలకొంది. గూడూరు నియోజకవర్గం లో గల్లీకొకటిగా పుట్టగొడుగుల్లా వెలిసిన నీటి శుద్ధి కేంద్రాలు వందలాది పైగానే ఉండగా.. అందులో భారతీయ ప్రమాణాల సంస్థ (బీఐఎస్) గుర్తింపు పొందిన ఫిల్టర్ ప్లాంట్లు కొన్ని లోపే ఉన్నట్టు అధికార వర్గాలే చెప్తున్నాయి. ప్రతీ నెలా గూడూరు నియోజకవర్గం లో పరిధిలో సుమారు రూ. కోట్ల రూపాయలు.ఫిల్టర్ నీళ్ల వ్యాపారం జరుగుతున్నట్టు అంచనా. వాటర్ ప్లాంట్ల పరిస్థితిపై" ప్రజా ప్రశ్న"ప్రతినిధులు గూడూరు నియోజకవర్గం ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరి శీలన చేపట్టారు. వాటర్ ప్లాంట్లు కొనసాగుతు న్న తీరును గుర్తించారు. బీఐఎస్ సూచించిన 60 రకాల నాణ్యతా ప్రమా ణాల్లో చాలా వరకు ఫిల్టర్ ప్లాంట్ల నిర్వాహకులు పాటించడం లేదని నిర్ధా రించారు. ఇంత జరుగుతున్నా అధికారులు మొద్దునిద్ర వీడని పరిస్థితి ఉందని తేల్చారు.

- నో. సీల్.. నో లేబెల్..

మినరల్ వాటర్ క్యాన్‌లకు తప్పనిసరిగా కంపెనీ సీల్‌తో పాటుగా వాటర్ క్యాన్‌లో ఏ మేరకు టీడీఎస్ ఉందానే విషయాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. బహిరంగంగానే ఎటువంటి సీల్, లేబుల్స్ లేకుండానే వాటర్ అమ్మకాలు జరుగుతున్నా అడిగే అధికారులే కరవయ్యారు. ఏకంగా ఉన్నతాధికారుల కార్యాలయాలకు సీల్, లేబుల్ లేని నీరు సరఫరా అవుతున్నా పట్టించుకునే వారు లేరు. ఇక సామాన్య ప్రజల సంగతి ఆ దేవుడికే తెలియాలి.

- క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా..

గూడూరు నియోజకవర్గంలో వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టు కొచ్చాయి. అనుమతులు లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలోనే చాలా ప్లాంట్లు కొనసాగుతున్నాయి. ఈ నియోజకవర్గంలో వందలకు పైగా వాటర్ ప్లాంట్లు ఉన్నట్టు అంచనా. చాలా చోట్ల నీటి బబుల్స్ (క్యాన్ల)ను పైపైనే శుభ్రం చేస్తున్నారు. ప్రమాణాలు పాటిస్తున్న దాఖలాలు ఎక్కడ కూడా లేవు. కొందరు కిరాణా, ఇతర షాపుల యజమానులు 2000, 5000 లీటర్ల ట్యాంకులను ఏర్పాటు చేసుకున్నారు. వాటర్ ప్లాంట్ల నుంచి టోకుగా నీళ్లు తెప్పించి, వాటిలో నింపుకొని అమ్ముతున్నారు. వారు కూడా సరిగా ట్యాంకులను, పైపులను శుభ్రం చేయకపోవడంతో బ్యాక్టీరియా, ఫంగస్ వంటివి పెరుగుతున్నాయి. చాలా వాటర్ ప్లాంట్లు అపరిశుభ్ర ప రిస్థితుల్లోనే ఉన్నాయి. ఇరుకు గదులు, పాత షెడ్లలో కొనసాగుతున్నాయి. వాటిలో నీటి సంపులు, గుంతలు మురికి నీటితో నిండి ఉండగా.. పక్కనే వాటర్ నింపుతున్నారు. ట్యాంకుల చుట్టూ వ్యర్థాలు, దుమ్ము, ధూళి నిండి ఉంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విస్తృతంగా వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ట్యాంకులు, నీటిని సరఫరా చేసే క్యాన్లు మురికిపట్టి కనిపిస్తున్నాయి. వాటితో అలాగే నీళ్లను సరఫరా చేస్తున్నారు.

- అపరిశుభ్రంగా ఉన్న వాటర్ ప్లాంట్
- బాధ్యత వహించేవారేరీ?

వాటర్ ప్లాంట్లలో పరిశుభ్రత ఉండేలా, వాటి యజమానులు తప్పుడు విధానాలకు పాల్పడకుండా ఉండేలా కట్టడి చేసే విషయంలో ప్రభుత్వ శాఖలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఆహార కల్తీ, పరిశుభ్రత అంశం గూడూరు మునిసిపల్ పరిధిలో ఉంటుంది. కానీ వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసే అధికారాలను అటు వెళ్లిన పాప నా పోలేదు. వాటిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొన్ని ప్రాంతాల్లో వాటర్ ప్లాంట్. ఆరు బయటే నీటి ట్యాంకులు, వాటి పక్కనే చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు నిల్వ నీటితో చిత్తడిగా ఉండటంతో నీళ్లు కలుషితమయ్యే ప్రమాదం ఎక్కువ. ఆ నీటిని తాగితే జనం రోగాల పాలుగాక తప్పదన్న ఆందోళన కనిపిస్తోంది.

- సరిగా శుభ్రం చేయని బబుల్స్‌లో నీళ్లను నింపుతున్న నిర్వాహకులు
- ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్లు

గూడూరు నియోజకవర్గం పరిధిలోని జనాభా పెరిగినకొద్దీ మంచి నీటి కోసం భారీగా డిమాండ్ వస్తోంది. ముఖ్యంగా పది, ఇరవై రూపాయలకే 20 లీటర్లు ఇస్తుండటంతో ఫిల్టర్ వాటర్‌ను కొనుగోలు చేసేవారి సంఖ్య బాగా పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకుని ఎక్కడ పడితే అక్కడ వందలాది గా గా వాటర్ ప్లాంట్లు వెలిశాయి. బీఐఎస్ నిబంధనల ప్రకారం.. వాటర్ ప్లాంట్లలో నీటి టెస్టింగ్ ల్యాబ్ ఉండాలి. శుద్ధి చేసిన నీటి గాఢత (పీహెచ్), కరిగిన ఘన పదార్థాలు (టీడీఎస్), ఆవశ్యక మూలకాలు, ఇతర అంశాలను పరీక్షించి నమోదు చేసేందుకు బయో కెమిస్ట్ సదరు ప్లాంట్‌లో పనిచేయాలి. కానీ వాటర్ ప్లాంట్లలో ఎక్కడా ల్యాబ్‌లు, బయోకెమిస్టులు ఉన్న దాఖాలాలే లేవు. పరిసరాలు పరిశుభ్రత లేకపోవడం, ట్యాంకులు, పైపులు, ఇతర సామగ్రిని సరిగా శుభ్రం చేయకపోవడంతో ఈ.కొలి, కొలిఫాం వంటి హానికారక బ్యాక్టీరియా, ఫంగస్‌లు వృద్ధి చెందుతున్నాయి. శుద్ధి చేసిన నీటిని కొంత సమయం తర్వాతే తాగేందుకు వినియోగించాలి. కానీ వెంటవెంటనే పంపించేస్తున్నారు. వాటర్ బబుల్స్‌ను వినియోగించిన ప్రతిసారీ క్లోరిన్‌తో శుద్ధి చేయాలి. దీనివల్ల బ్యాక్టీరియా, ఫంగస్ వంటివి నశిస్తాయి. కానీ చాలా చోట్ల క్లోరిన్ వాడటం లేదు. నామమాత్రంగా కడిగి మళ్లీ నీళ్లు నింపేస్తున్నారు. శుద్ధి చేసిన నీటిలో నిర్ణీత శాతం ఖనిజాలు ఉండేలా చూడాలి. కానీ ఇష్టమొచ్చినట్టుగా శుద్ధి చేస్తుండటంతో నీటిలోని ఖనిజాలు పూర్తిగా బయటికి పోతున్నాయి. ఇది జనంలో ఆరోగ్య సమస్యలు తలెత్తేందుకు కారణమవుతోంది. కొన్ని వాటర్ ప్లాంట్లు నీళ్లు రుచిగా ఉన్నట్టు అనిపించడం కోసం రసాయనాలు వినియోగిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వాటివల్ల ఆరోగ్యానికి హానికలిగే ప్రమాదం ఉంది.

- నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సినవి ఇవీ..

- భారత ప్రమాణాల సంస్థ (బీఐఎస్) నుంచి గుర్తింపు ధ్రువీకరణ తప్పనిసరిగా తీసుకోవాలి.
- ప్రతి ప్లాంటులో అధునాతన టెస్టింగ్ ల్యాబ్, బయో కెమిస్ట్ ఉండాలి.
- నీటి శుద్ధికి సంబంధించి 60 ప్రమాణాలను పాటించాలి. ట్యాంకులు, బబుల్స్ వంటివాటిని క్లోరిన్‌తో శుభ్రం చేయాలి.
- తాగునీటిలో ఆవశ్యక మూలకాలను పూర్తిగా తొలగించకూడదు. రుచి కోసం ఎలాంటి రసాయనాలను కలపకూడదు.
- ప్రతి లీటరు నీటిలో టీడీఎస్ మోతాదు కనీసం 100 నుంచి 150 మిల్లీగ్రాములు ఉండాలి.

కానీ ఈ ప్లాంట్ లో ఒక్కటి కనిపించిన దాఖలాలు లేవు. అధికారులు స్పందించి ఈ మినరల్ వాటర్ మాఫియా పై ఉక్కు పాదం మోపాలని గూడూరు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

- పోటాపోటీ వ్యాపారం...

మినరల్ వాటర్కు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో గల్లీకి ఒక ప్లాంట్ ఏర్పాటు చేసి పోటాపోటీగా వ్యాపారాలు చేస్తున్నారు. ఇక నీటి సరఫరాలోనూ దోపిడీ కనిపిస్తోంది. ప్లాంట్కు వెళ్లి తీసుకుంటే 20 లీటర్ల క్యాన్కు రూ.20వసూలు చేస్తున్నారు. అదే 20 లీటర్ల క్యానన్ను డోర్ డెలివరీ చేయాలంటే రూ. 30 చెల్లించాలి. ఇక ఫస్ట్ ఫ్లోర్, సెకెండ్ ఫ్లోర్ అంటూ ఉంటే ఒక్కో ఫ్లోర్కు ఒక్కో ధర నిర్ణయిస్తూ... మొత్తంగా రూ.25 నుంచి రూ.30 వరకు తీసుకుంటున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో కూల్ వాటర్ క్యాన్లకు కూడా గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఒక్కో క్యాన్ రూ.45 వరకు విక్రయిస్తున్నారు. అయితే దీనికి నిర్ణీతమైన ధరలు లేకపోవడంతో ఒక్కో ప్లాంట్ వారు ఒక్కోరకంగా వసూలు చేస్తున్నారు.

ప్రజాప్రశ్న సోమవారం 23 అక్టోబర్ 2023

## లీలావతి ఆకస్మిక మృతి బాధాకరం



▶▶ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

నివాళులర్పించిన పులివర్తి నాని

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి రూరల్ మండలం పెరుమాలపల్లి గ్రామానికి చెందిన టిడిపి తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి గ కోడలు లీలావతి ఆకస్మిక మృతి.విషయం తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ గణనకు సహకరించండి

▶▶ టి ఆర్ ఎఫ్ రీజనల్ కోఆర్డినేటర్ సుకుమార్ రాజు.



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** మేజర్ న్యూస్.రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ టెక్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్షత్రియ గణనలకు ఆయా ప్రాంత క్షత్రియ సోదరులు సహకరించాలని రీజనల్ కోఆర్డినేటర్ గుండ్రాజు సుకుమార్ రాజు పేర్కొన్నారు. ఆదివారం ఆయన తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇన్యుమరేటర్లు శివ శంకర్ రాజు సోము చిరంజీవి రాజు ఉదయరాజు లతో కలసి పర్యటించారు .ఏర్పేడు సమీపం శివగిరి పల్లె . రాపూరు మండల పరిధిలోని సంక్రాంతి పల్లె. గండురుపల్లె .మిట్టపల్లి. గూడూరులలో గ్రామ పెద్దలతో కలిసి ఎస్ టి ఆర్ ఎఫ్ చేపట్టే కార్యక్రమాలను వివరించారు. ఆయా ప్రాంత క్షత్రియ సోదరులు అడిగిన అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో హస్తి రత్నం రాజు .చామర్తి సురేష్ రాజు. శివ శంకర్ రాజు. చంద్రమోహన్ రాజు .గజేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

▶▶ అన్యాయాన్ని, అధర్మాన్ని వధించే పండుగ విజయదశమి.

▶▶ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు.షేక్. అబ్దుల్ అజీజ్,



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** విజయదశమి పండుగను పురస్కరిం చుకుని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నెల్లూరు జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ. ముందుగా నెల్లూరు జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగతో అందరి జీవితాల్లో ఉన్న సమస్యలు తొలగిపోయి, సుఖశాంతులతో నిండాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు.పండుగలన్నీ మనకు ఎక్కడ అన్యాయం, అధర్మం, మోసం జరిగినా, వాటి పైన పోరాడటమే నేర్పుతున్నాయని, అన్యాయాన్ని ఎదిరించడం ప్రతీ పౌరుడి బాధ్యతనీ అన్నారు.అధర్మాన్ని, అన్యాయాన్ని వధించిన రోజు, దుర్గామాత మహిషా సురుని వధించిన రోజును విజయదశమి గా జరుపుకుంటామన్నారు. ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను, అధర్మాలను వధించే బాధ్యత ప్రజలు తీసుకోవాలని అన్నారు.

## నవరాత్రుల సందర్భంగా.. తాళమ్మ తల్లి కి విశేష పూజలు





▶▶ ముఖ్య అతిథులుగా పాల్గొన్న

▶▶ వైకాపా సీనియర్ నాయకులు బత్తిన విజయ్ కుమార్

▶▶ నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నవరాత్రుల సందర్భంగా తాళమ్మ తల్లికి నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని వైకాపా సీనియర్ నాయకులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుపతి జిల్లా గూడూరు అశోక్ నగర్ లో వెలసియున్న శ్రీ తాళమ్మ తల్లి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మకి ప్రత్యేక పూజలు అలంకరణ అష్టోత్తరాలు అభిషేకాలు హరికథలు కీర్తనలు ప్రవచనాలు ఏర్పాటు చేయడం విశేషం అలాగే అమ్మవారికి దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మకు ధూప దైవ నైవేద్యాలు ఉభయాలతో భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో ముఖ్య అతిథులుగా గూడూరు నియోజకవర్గ వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు బత్తిని విజయకుమార్ విచ్చేసి వారు మాట్లాడుతూ దసరా సందర్భంగా దేవీ నవరాత్రులు ప్రత్యేకంగా భజన ప్రవచనాలు కీర్తనలు ప్రతిరోజు ఘనంగా ఉభయలు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించటం కనులు పండుగ ఉంది ఆ తాళమ్మ తల్లి ఆశీస్సులు భక్తుల పై ఎల్లప్పుడు నిండుగా ఉంటాయి. ఈరోజు ఇంతటి అవకాశాన్ని నాకు ఇచ్చిన తాళమ్మ తల్లి భక్తులకు మరియు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తల, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఉభయ దాతలు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, మీదురు రామచంద్రయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ పాలకమండలి సభ్యులు దగ్గోలు సురేంద్రబాబు, నెల్లూరు జయరామయ్య ఆలయ కమిటీ సభ్యులు ఎన్.వెంకటేశ్వర్లు, జనార్ధన్,కొణతం సురేష్,దగ్గోలు సుబ్బారావు, వై.మాలయాద్రి, జి. సుబ్బయ్య, కే.రమణయ్య, యు. వెంకటేశ్వర్లు, సిహెచ్. సుబ్రమణ్యం కే.తేజ వీరితోపాటు గుణకాల దామోదర్, రమణయ్య, పృద్వి, దగ్గోలు వంశీ, చందు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని చాముండేశ్వరి దేవి అమ్మవారు



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తి పట్టణానికి ఈశాన్య దిక్కున వెలసీయున్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆది వారం 8వరోజు అమ్మవారు శ్రీ మహిషాసురమర్దిని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు



▶▶ మంత్రి కాకాణి చేతుల మీదుగా అందజేత

▶▶ బాధితుడు మోచర్ల పుల్లయ్య కృతజ్ఞతలు

**మనుబోలు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,80,000 మంజూరు చేయించిన రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రివర్యులు డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డికి రుణపడి ఉన్నామని బాధితుడు మోచర్ల పుల్లయ్య చెప్పారు. తనకు కాలు విరిగి మంచంలో ఉన్న నన్ను గుర్తించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం మంత్రివర్యులు చేతుల మీదుగా అందజేశారని ఈ సందర్భంగా పుల్లయ్య ఆదివారం మీడియా సమక్షంలో ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. 2021 వ సంవత్సరంలో మోచర్ల పుల్లయ్య కు మోటార్ సైకిల్ ఢీకొని కాలు విరిగింది. చెన్నై విజయ హాస్పిటల్ లో మోచర్ల పుల్లయ్య కు శస్త్ర చికిత్స చేశారు. అప్పటినుంచి పుల్లయ్య మంచంలోనే గడుపుతున్నాడు.2022 సంవత్సరంలోగడపగడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే.ఆ సమయంలో రాష్ట్ర మంత్రివర్యులు కాకణి గోవర్ధన్ రెడ్డి పుల్లయ్య నివాసానికి వెళ్లారు.అక్కడ సచివాలయం 1 కన్వీనర్ కాంద్రనాగమణి మంత్రి దృష్టికి పుల్లయ్య కాలు విరిగిన విషయం చెప్పి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయమనివిజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిమంజూరైన రూ రూ.1,80,000 చెక్కును ఆదివారం ఉదయం మంత్రి నివాసంలో మంత్రివర్యులు కాకణి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా పుల్లయ్యకు అందజేశారు. మనుబోలు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డికృషి కి మోచర్ల పుల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు..తన భర్తకు మంత్రి చేసిన సహాయానికి తమ కుటుంబం రుణపడి ఉందనిమోచర్ల పుల్లయ్య భార్య పెంచలమ్మ కృతజ్ఞతలు చెప్పారు. సచివాలయం కన్వీనర్ కాంద్ర నాగమణి కూడా మంత్రివర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డికి ఉపసర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డికి చాలా చాలా కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాప్రశ్న
సోమవారం 23 అక్టోబర్ 2023



# కన్నుల పండువగా.. నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులు పండువగా సాగుతున్నాయి. తిరుమలగిరులు పోటెత్తిన భక్తులతో నిండిపోతున్నాయి. తిరుమాడ వీధులు గోవింద నామస్మరణతో మారుమోగుతున్నాయి. తిరుమల క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆదివారం ఉదయం అత్యంత వైభవంగా స్వర్ణ రథోత్సవం జరిగింది. రాత్రి అశ్వ వాహనంపై శ్రీనివాసుడు భక్తులకు అనుగ్రహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రధాన్ని లాగి పరవశించిపోయారు. సాంస్కృతిక సంబరాలు అంబరాన్నంటాయి. తిరుమల క్షేత్రం విద్యుద్దీప కాంతులతో తేజోమయంగా మారింది. అదివో..అల్లదివో శ్రీహరి వాసము మంత్రం ముద్దులను చేస్తూ రా..రమ్మని స్వాగతం పలుకుతుంది. దేవదేవుని దివ్య తేజో స్పర్శతో పునీతమవుతుంది.

**తిరుపతి బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన ఆదివారం శ్రీవారు బంగారుతేరులో పయనిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించాడు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళవాయిధ్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణరథన్ని లాగారు. శ్రీవారికి శ్రీభూదేవులు ఇరుప్రక్కలా ఉంటారు. శ్రీదేవి(లక్ష్మి) సువర్ణమయి. ఆమే బంగారుకాగా – ఆమెను భరించే స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్త ప్రసరణ చక్కగా జరుగుతుంది. బంగారం మహాశక్తిమంతమైన లోహం. స్వామివారికి కృష్ణావతారంలో దారుకుడు సారథి, శైబ్య, సుగ్రీవ, మేఘపుష్ప, వలాహకాలనేవి నాల్గుగుర్రాలు. శ్రీవారి ఇల్లు బంగారం, ఇల్లాలు బంగారం, ఇంట పాత్రలు బంగారువి, సింహాసనం బంగారుది, కావున స్వర్ణరథం శ్రీనివాసునికి అత్యంత ప్రీతి పాత్రమైనది. 'స్వర్ణ' మంటే 'బాగా ప్రకాశించేది' అని వ్యుత్పత్తి. స్వర్ణం లభించేది భూమినుండే. కనుక ఇరువైపులా శ్రీదేవి, భూదేవీ ఉండగా శ్రీవారుమధ్యలో ఉండి, స్వర్ణరథంలో ఊరేగడం – స్వామివారి మహోన్నతినీ, సార్వభౌమత్వాన్నీ, శ్రీసతిత్వాన్నీ, భూదేవీనాథత్వాన్నీ సూచిస్తూంది. ఈ స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల– లక్ష్మీదేవి కరుణతో బంగారు, మణులు, సంపదలు, భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయి. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు ఈవో ఏవి ధర్మారెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ వెంకటరమణ రెడ్డి, జెఈవో సదా భార్గవి, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ–2 జగదీశ్వర్ రెడ్డి, విజివో బాలి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై మలయప్ప స్వామి దర్శనం

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం అఖిలాండ బ్రహ్మాండనాయకుడు మలయప్పస్వామి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సర్వాలంకరణాభూషితుడైన శ్రీవారు అశ్వవాహనంపై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఈవేడుకలో అశేష భక్త జనులు పాల్గొన్నారు. గుర్రాల వంటి ఇంద్రియాలను మనస్సు అనే తాడుతో కట్టి రథం వంటి శరీరాన్ని రథికుడైన ఆత్మ ద్వారా అదుపు చేయాలనే తత్వజ్ఞానాన్ని స్వామి ఎనిమిదో రోజు తన రథోత్సవం ద్వారా తెలియజేశారు. స్వామి సేవలో పాల్గొన్న వారికి పునర్జన్మ ఉండదని విశ్వాసం. ఇకపోతే.. ఎనిమిది రోజుల పాటు వాహన సేవల్లో అలసిపోయిన స్వామి సేద తీరడం కోసం తొమ్మిదో రోజు ఉదయం చక్రస్నానం జరుపుతారు. వరాహస్వామి ఆలయ ఆవరణలో వివిధ సుగంధ ద్రవ్యాలతో ఉభయ నాంచారులతో స్వామికి అభిషేకసేవ జరుగుతుంది. అనంతరం శ్రీవారికి మరో రూపమైన చక్రతాళ్వార్ను వరాహస్వామి పుష్కరిణిలో స్నానం చేయించడంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. చక్రతాళ్వార్ స్నానమాచరించే సమయంలో కోనేరులో స్నానం చేస్తే సకల పాపాలూ నశించి, కష్టాలు తీరుతాయని భక్తుల విశ్వాసం. చక్రస్నానం జరిగిన రోజు సాయంత్రం ఆలయంలోని ధ్వజస్తంభం మీద దేవతామూర్తులను ఆహ్వానిస్తూ ఎగురవేసిన ధ్వజపటాన్ని అవరోహణం (ధ్వజావరోహణం) చేస్తారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ఉత్సవ సంబరాన్ని వీక్షించి ఆనందించిన దేవతామూర్తులకు ఈ విధంగా వీడ్కోలు చెబుతూ బ్రహ్మోత్సవాలను ముగిస్తారు.

## శ్రీవారి చక్రస్నానానికి సర్వం సిద్ధం





తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో చివరిది అతి ముఖ్యమైనదైన చక్రస్నానం మహోత్సవం సోమవారం జరుగనుండడంతో టిటిడి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. తొమ్మిది రోజులు ఒక మహాయజ్ఞంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించి చివరిగా అవభృథ స్నానంతో సంపూర్ణం చేయడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. సోమవారం ఉదయం 3.00 నుండి 5.00 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 6.00 నుంచి 9.00 గంటల నడుమ శ్రీ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. అనంతరం స్వామి పుష్కరిణిలో చక్రస్నానాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా టిటిడి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలను, స్నానఘట్టాలను ఏర్పాటు చేసింది.

ప్రజాప్రశ్న సోమవారం 23 అక్టోబర్ 2023

# నేడు విజయదశమి

- ఉమ్మడి తిరుపతి నెల్లూరు జిల్లాలో వ్యాప్తంగా ఏర్పాట్లు
- ఆలయాలు ముస్తాబు
- దసరా ఉత్సవాలకు సిద్ధమైన ప్రజలు
- పాఠకులకు "ప్రజా ప్రశ్న దినపత్రిక" విజయదశమి శుభాకాంక్షలు

**రాము ప్రత్యేక ప్రతినిధి ఓజిలి (ప్రశ్న న్యూస్) :** దసరా.. హిందువుల ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు 9 రోజులు దేవీ నవరాత్రులు. పదో రోజు విజయదశమి కలిసి దసరా అంటారు. ఇది ముఖ్యంగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. దీనిని నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కాబట్టి ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగను మొదటి మూడు రోజులు పార్వతీ దేవికి, తర్వాత లక్ష్మీదేవికి, తర్వాత మూడు రోజులు సరస్వతీ దేవికి పూజలు నిర్వహిస్తారు. అలాగే ఆలయాల్లో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో అలంకారం చేస్తారు. తెలుగువారు దసరాను 10 రోజులు జరుపుకుంటారు. అమావాస్య నుంచి నవమి వరకు దేవతలను పూజిస్తారు . పలు చోట్ల రావణాసుర దహనం పేరిట 'రామ్‌లీల' నిర్వహిస్తుంటారు. మహిషాసురుని పీడ విరగడవడంతో ప్రజలు సంతోషంగా ఉత్సవం జరుపుకున్నారు. అదే విజయదశమి పర్వదినం. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ నవమి వరకూ దేవీ నవరాత్రులను జరుపుకుంటాం. పదవ రోజు.. ఆశ్వయుజ దశమిరోజు విజయదశమి పర్వదినం. ఇది శరదృతువు గనుక ఈ పండుగ దినాలను శరన్నవరాత్రులు అంటారు. మహిషాసురుడు దేవేంద్రుని ఓడించి, దేవలోకానికి అధిపతి అయ్యాడు. ఆ రాక్షసుడు పెట్టే హింస భరించలేక దేవతలు త్రిమూర్తులతో మొర పెట్టుకున్నారు. దాంతో మహిషాసురుని మట్టు పెట్టేందుకు త్రిమూర్తులు ఒక దివ్యశక్తిని సృష్టించారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల నుండి వెడలిన మహెూజ్జ్వల శక్తి ఒక మహా శక్తిగా అవతరించింది. ఆ దివ్య మంగళ రూపానికి మహాశివుడు శూలాన్ని, విష్ణువు చక్రాన్ని, బ్రహ్మ అక్షమాలను, కమండలాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని, వరుణుడు పాశాన్ని, హిమవంతుడు సింహవాహనాన్ని ఇచ్చారు.

## నేడు విజయదశమి

పురాణపరంగానే కాకుండా సాంస్కృతికంగానూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న పండుగ విజయదశమి. మంచిపై చెడు గెలిచిన రోజుగా భారతదేశమంతటా దసరా పండుగను ఘనంగా జరుపుకొంటారు. విజయదశమి నాడు ఏది ప్రారంభించినా విజయం తథ్యం అనే విశ్వాసం ఉంది. ఇది మహిషాసురుణ్ణి దుర్గాదేవి సంహరించిన రోజనీ, రావణుణ్ణి శ్రీరాముడు వధించిన రోజు అనీ పురాణాలు పేర్కొంటున్నాయి. అలాగే మహాభారత ఇతిహాసం ప్రకారం... జమ్మిచెట్టు మీద పాండవులు తమ ఆయుధాలను దాచిన ఆయుధాలను తీసుకున్న రోజు ఇది. మానవులు ధర్మ మార్గంలో నడవాలనీ, దాని కోసం తమలో ఉండే 'కామ, క్రోద, లోభ, మోహ, మద, మాత్సర్యాలు' అనే అరిషడ్వర్గాలను (ఆరు శత్రువులను) జయించాలనీ... అదే ఈ విజయదశమి లేదా దసరా పండుగ మనకు సూచిస్తుందనీ పెద్దలు చెబుతారు.



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా చెప్పుకునే విజయదశమి రానే వచ్చింది. ఉమ్మడి తిరుపతి, నెల్లూరు జిల్లా వ్యాప్తంగా నేడు ఈ వేడుక జరుపుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. ఇక విద్యుద్దీపాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా, కొత్త శోభ సంతరించుకున్నది.విజయదశమి అంటే విజయాలను సమకూర్చే పండుగ. హిందువులంతా ఇష్టంగా జరుపుకునే పెద్ద పండుగ విజయదశమి. అన్ని దేవాలయాల్లో దసరా పదిరోజుల ఉత్సవాలను ఘనంగా జరుపుతారు. ముఖ్యంగా అమ్మవారి ఆలయాల్లో మరింత ప్రత్యేకంగా, పవిత్రంగా కనులపండుగ్గా జరుపుతారు. దసరా సంబరాలకు కిక్కిరిసిన భక్తులతో ఆయా ప్రాంతాలు కోలాహలంగా ఉంటాయి. దుర్గాదేవి చల్లని చూపు యావత్ జగత్ మీద ఉంటే అనుకున్న పనులు ఆటంకాలు లేకుండా పూర్తవుతాయి. చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరి, సంతోషం సొంతమౌతుంది. అదే విజయాలను అందించే విజయదశమి ప్రత్యేకత..!చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారు. మనిషి తనలోని కామ, క్రోధ, మధ, మత్సర, మోహ, లోభ, స్వార్థ, అన్యాయ, అమానవత, అహంకారం అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రుల్లో తొలగించుకునేందుకు ఆధ్యాత్మికంగా ఉత్తమమైన మార్గం. ఈ సందర్భంగా రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడం అనవాయితీగా వస్తున్నది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసుడితో 9 రాత్రులు యుద్ధం చేసి అతన్ని వధించి జయాన్ని పొందిన సందర్భంగా పదో రోజు ప్రజలంతా సంతోషంగా పండుగ జరుపుకున్నారు. అదే విజయదశమిగా పేర్కొంటారు.

### శమీ పూజ



విజయదశమి రోజున అపరాజితాదేవిని శమీవృక్షం వద్ద పూజించే సంప్రదాయం ఉంది. శమీ వృక్షం (జమ్మి చెట్టు)లో అపరాజితా దేవి కొలువై ఉంటుందని విశ్వాసం. అమ్మవారి సహస్ర నామాల్లో 'అపరాజిత' ఒకటి. అంటే 'పరాజయం లేనిది' అని అర్థం. విజయానికి ఆమె అధిదేవత. 'యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా' అని 'అపరాజితా స్తోత్రం' వర్ణించి ంది. అపరాజితా దేవి సర్వ జీవుల్లో శక్తి రూపంలో ఉంటుందని భావం. దానవీయ గుణాలపై గెలుపు సాధించడానికి మనలో ఉన్న శక్తిని ప్రేరేపించా లని అమ్మవారిని ప్రార్థించాలి. దేవ దానవులు క్షీరసాగర మథనం చేసినప్పుడు ఉద్భవించిన పవిత్రమైన దేవతా వృక్షాల్లో జమ్మి చెట్టు ఒకటి.. అందుకే యాగాల కోసం నిప్పు రాజెయ్యడానికి జమ్మి చెట్టు కలపనే వినియో గించేవారు. రావణ సంహారానికి ముందు శ్రీరాముడు శమీ వృక్షానికీ, అపరా జితా దేవికీ పూజలు ఆచరించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. పాండవులు అజ్ఞాతవాసం మొదలుపెట్టడానికి ముందు తమ ఆయుధాలను శమీ వృక్షం మీద దాచారనీ, అజ్ఞాతవాసం ముగిసిన తరువాత వాటిని తిరిగి తీసుకున్నా రనీ మహాభారతంలోని విరాటపర్వంలో కథ ఉంది. విజయదశమి రోజు న...శమీ శమయతే పాపం శమీ శత్రువినాశిని అర్జునస్య ధనుర్ధారి ం ామస్య ప్రియదర్శిని... అనే శ్లోకం పఠించి, జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తే... అపరాజితాదేవి కటాక్షంతో శత్రు భయం తొలగి విజయం చేకూరు తుందనీ, దోషాలు తొలగిపోయి సకల కార్యసిద్ధి కలుగుతుందనీ పెద్దలు చెబుతారు.

### పాలపిట్ట దర్శనం...



దసరా పండుగలో శమీ వృక్షంతో పాటు పాల పిట్టకు ఉన్న ప్రాధాన్యం కూడా ఎక్కువే. పాలపిట్టను పవిత్రంగా భావించడం వెనుక ఉన్న జానపద గాథ ప్రకారం... పాండవులు అరణ్యవాసం, అజ్ఞాతవాసం పూర్తి చేసి తిరిగి వస్తూ ఉండగా, వారికి పాలపిట్ట కనిపించింది. వారు దాన్ని చూసినప్పటి నుంచీ వరుసగా అన్నీ విజయాలే కలిగాయట! పాలపిట్ట దర్శనం వల్ల చేసే ప్రతి పనిలోనూ గెలుపు తప్పకుండా లభిస్తుందన్న విశ్వాసం ఉంది.అందుకే విజయ దశమి రోజున పాలపిట్టను దర్శించడం శుభప్రదంగా భావిస్తారు.దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని లలితా సహస్రనామ పారాయణతో, కుంకుమార్చనలతో కొలిచిన వారికి కొంగుబంగారమై కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. దేవీనవావరణ అర్చనలతో, చతుష్షష్టి పూజలతో నియమ నిష్ఠలతో దేవీ ఆరాధన వైభవంగా జరుపుకొంటారు. ఏ శక్తి సకల సృష్టి, స్థితి, లయాలకు, సమస్త చైతన్యానికి మూలమో ఆ శక్తినే దివ్యంగా ఆరాధిస్తారు.విజయదశమి సందర్భంగా ఇళ్ళలో బొమ్మలకొలువు ఏర్పాటు చేస్తారు. పిల్లలు, పెద్దలు సంబరాల్లో మునిగి తేలతారు."ప్రజా ప్రశ్న" తెలుగు జాతీయ దినపత్రిక"పాఠకులకు, వీక్షకులకు విజయదశమి శుభాకాంక్షలు.

# చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి

- పుష్కరిణిలో రోజంతా పవిత్రత
- జేఈవో వీరబ్రహ్మం



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన అక్టోబరు 23న చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తెలిపారు. ఆదివారం బ్రహ్మోత్సవం సెల్‌లో జేఈవో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఉదయం 6 నుండి 9 గంటల వరకు శ్రీ వరాహస్వామివారి ఆలయం వద్ద గల స్వామి పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఆ తరువాత చక్రస్నానం నిర్వహిస్తారన్నారు. ఇందుకోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టీటీడీ భద్రతా సిబ్బందితో పాటు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలన్నారు.

## పుష్కరిణి వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జేఈవో

అంతకుముందు శ్రీవారి పుష్కరిణి వద్ద చక్రస్నానం ఏర్పాట్లను అధికారులతో కలిసి జేఈవో పరిశీలించి, పలు సూచనలు చేశారు. పుష్కరిణిలోనికి ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. భక్తులు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్వీబీసీ సిఈఓ షణ్ముఖ్ కుమార్, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, విజివో బాలిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మొగరాల పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన బాలకృష్ణమనాయుడు కుమార్తె వివాహానికి హాజరయ్యారు.అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న సోమవారం 23 అక్టోబర్ 2023

# జగనాసుర దహనం చేద్దాం...!




- విజయదశమికి వినూత్న నిరసనకు లోకేశ్ పిలుపు
- నెల్లూరు, తిరుపతి జిల్లాల వ్యాప్తంగా నేడు టిడిపి వినూత్న నిరసన

**తిరుపతి బ్యూరో ప్రజా ప్రశ్న ప్రతినిధి**

దసరా వేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. జగన్మాత కనకదుర్గమ్మ రోజుకోక అవతారంలో తొమ్మిది రోజులపాటు భక్తులకు దర్శనం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇకపోతే విజయదశమి రోజున చెడుకు చిహ్నంగా రావణుడి దిష్టిబొమ్మను దహనం చేస్తారు. చెడుపై మంచి విజయం సాధించినందుకు విజయదశమి పండుగ రోజున రావణాసురుడి దిష్టబొమ్మను దహనం చేస్తారన్న విషయం తెలిసిందే. అయితే ఈ విజయ దశమి పండుగను సైకో జగన్ అనే చెడుపై మంచి అనే చంద్రబాబు సాధించబోయే విజయంగా నిర్వహించుకోవాలని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయదశమి రోజున వినూత్నంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. దసరాకు దేశం మొత్తం రావణాసుర దహనం చేస్తుందని చెబుతూ మనం మాత్రం జగనాసుర దహనం చేద్దామని ట్వీట్ చేశారు. అక్టోబర్ 23న సోమవారం విజయ దశమి పర్వదినం సందర్భంగా రాత్రి 7 గంటలకు 5 నిమిషాల పాటు వీధుల్లోకి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'సైకో పోవాలి' అని రాసి ఉన్న పత్రాలను దహనం చేయాలని లోకేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాలని ప్రజలకు నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. 'దేశం చేస్తోంది రావణాసుర దహనం-మనం చేద్దాం జగనాసుర దహనం. అరాచక, విధ్వంసక పాలన సాగిస్తున్న సైకో జగనాసురుడి పీడ పోవాలని నినదిద్దాం. అక్టోబర్ 23 విజయదశమి పర్వదినం సందర్భంగా రాత్రి 7 గంటల నుంచి 7.05 నిమిషాల మధ్యలో వీధుల్లోకి వచ్చి'సైకో పోవాలి'అని రాసి ఉన్న పత్రాలను దహనం చేయండి. ఆ వీడియో, ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయాలి'అని నారా లోకేశ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాచవరంలో భూమి మీద దళితులకు హక్కు కల్పించాలి

- సిపిఎం నేతల డిమాండ్

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం మాచవరం గ్రామంలో లో సిపిఎం నేతల పర్యటన. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ మాచవరంలో దళితులకు సర్వే నం.207లో సాగు పట్టాలు, డికెటీ పట్టాలు ఇచ్చి ఉన్నారు. వీటిలో దళితులు, పేదలు సాగు చేసుకుంటూ అనుభవిస్తున్నారు. ఇప్పుడు పశువులు మేత సాకుతో వీరి భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ అధికారులు చూస్తున్నారు. దీనికి సి.పి.యం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇక్కడ క్వారీకి అనుమతులు ఇచ్చి తవ్వకాలు చేస్తున్నారు. వారికి వర్తించని పశువుల మేత పోరంబోకు దళితులకు ఎలా వర్తిస్తుంది అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భూములు ఇస్తామని ప్రచారం చేసేది అనేది ఇదేనా? పేదల భూములు స్వాధీనం



చేసుకొని పరిశ్రమాధిపతులకు ఇచ్చే కుట్ర చేస్తున్నారు అని చెప్పారు. ఇక్కడ పేదలు చేసే పోరాటానికి సిపిఎం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని తెలియచేసారు. ఈకార్యక్రమంలో నాయుడుపేట మండల కార్యదర్శి ముకుంద, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు చెంగయ్య, ఐద్వా నాయకురాలు చంద్రకళ, మురళి, గురవయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ప్రజలకు దశరా శుభాకాంక్షలు

- గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దసరా పండుగను పురస్కరించుకుని గూడూరు నియోజకవర్గం అధికారులకు, ప్రజాప్రతినిధులకుప్రజలందరికి గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ శుభాకాంక్షలను ఆదివారం తెలియజేశారు. ఈ విజయదశమి నాడు ప్రజలు తలపెట్టిన అన్నీ పనులు విజయవంతం కావాలని, దుర్గా మాత ఆశీస్సులతో ప్రజలందరూ శుఖసంతోషాలతో జీవించాలని, ప్రతిఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ పండుగను జరుపుకోవాలనిఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ముగ్గురమ్మల మూలపుటమ్మ అనుగ్రహం కోసం.. నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాతను పూజిస్తారు చెడుపై.. మంచి, దుష్ట శక్తులపై.. దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలి. గూడూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ఉండాలి' అని సీఎం జగన్ ఆకాంక్షించారు.గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చెన్నై, కలకత్తా జాతీయ రహదారిపై నాయుడుపేట మండలం విన్నమాల వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నాయుడుపేట ఇన్చార్జ్ ఎస్సై శ్రీకాంత్ ఆదివారం చర్యలు చేపట్టారు. విన్నమాల మాజీ సర్పంచ్ ఆమవరపు రమణమ్మ, రఘురామయ్య కుమారులు ఆమవరపు సురేంద్రబాబు, ఆమవరపు సత్యం ల సహకారంతో రహదారిపై రెండువైపులా వాహనాల వేగం తగ్గించే నేపథ్యంలో డ్రమ్ములు ఏర్పాటు చేశారు.విన్నమాల వద్ద జాతీయ రహదారిని దాటుతూ ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు పలువురు క్షతగాత్రులైన సంఘటనలు అనేకం ఉన్నాయి. వాహనాల వేగాలను తగ్గించే క్రమంలో సురేంద్రబాబు సత్యంల సహకారంతో ఎస్సై శ్రీకాంత్ రోడ్డుకు ఇరువైపులా డ్రమ్ములు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.